DAY & DATE: SATUEDAY, OCTOBER 24th, 2026

Matter: Graduation Day - 2026

As appeared in the Newspapers:

ANDHRA JYOTHI

ABN ఆంధ్రజ్యోతి

దొడ్డబళ్ళాపుర, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రైతులనుంచి గత రెండేళ్లలో 10వేల ఎకరాల భూమిని లాగేసుకున్నారన్నారు. రైతులపట్ల కనికరం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర మండిపడ్డారు. కనకపురలో మాత్రమే రైతులకు భూమిని అమ్మరాదని సీఎం డీకే శివకుమార్ చెబుతారని విశ్వనాథ్, ఎమ్మెల్సి రఘుకౌటిల్య, ప్రాంతీయ ఇన్‌చార్జి బ్యా[illegible] కూరు గ్రామీణ జిల్లాధ్యక్షుడు రామకృష్ణప్ప, బమల్ డైరెక్టర్ ఆనందకుమార్, బీజేపీ తాలూకా, హోబళి అధ్యక్షులు ఇతర నాయకులు తదితర[illegible] పాల్గొన్నారు.

ON HD

విద్యాజ్ఞానంతో సామర్థ్యాన్ని పెంచుకోండి

● విప్రో సీవోవో దేవేంద్ర మల్హోత్రా పిలుపు

బెంగళూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): చదువు కేవలం సర్టిఫికెట్లకోసం కాదని, విద్యాజ్ఞానాన్ని ఉపయోగించుకుని సామర్థ్యాన్ని పెంచుకోవాలని విప్రో కంపెనీ సీవోవో దేవేంద్ర మల్హోత్రా పిలుపునిచ్చారు. బీఎన్ఎంఐటీ కళాశాలలో శనివారం స్నాతకోత్సవం జరిగింది. 576మందికి పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దేవేంద్ర మల్హోత్రా మాట్లాడుతూ ఇది పోటీ యుగమని, విశ్వంలో సాంకేతిక జ్ఞానం ఎటువంటి సమస్యనైనా ఎక్కడనుంచైనా పరిష్కరించే పరిజ్ఞానం ఏఐతో సాధ్యమవుతోందన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, సృజనశీలతతో భవిష్యత్తును రూపుదిద్దుకోవాలన్నారు. మోనిషా అనే విద్యార్థినికి 4 బంగారుపతకాలు, హర్షితాకు 2 సహా మొత్తం 36మందికి బంగారుపతకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ జయణ్ణ, డీన్ జీఎన్ కృష్ణమూర్తి, అడిషనల్ డైరెక్టర్ ఈశ్వర్



స్నాతకోత్సవంలో పట్టాల ప్రదానం

ఎస్ మానె, ప్రిన్సిపాల్ ఎస్‌వై కులకర్ణి, బీఎన్ఎంఐటీ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ నారాయణరావు మానె తదితరులు పాల్గొన్నారు.